క్లుప్తంగా

నేడు డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం

పిడుగురాళ్ల: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ బి కోటేశ్వరరావు నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు, పట్టణ వాసులు, గ్రామస్తులు ఏమైనా సలహాలు, ఫిర్యాదులు ఉంటే తెలియజేయాలని ఆయన కోరారు. డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో పాల్గొనే వారు సెల్ నంబరు 9959225430కు డయల్ చేయాలని సూచించారు.

నేడు హైస్కూల్లో న్యాయ అవగాహన సదస్సు

పిడుగురాళ్ల: పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు పిడుగురాళ్ల జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి టి ప్రవల్లిక శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

మాచర్ల: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ ఎదురుగా ఉన్న కృష్ణవేణి ఎస్వీఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వై.వెంకట్రామయ్య శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కంటి పరీక్షలు చేస్తారని వెల్లడించారు.

మెప్మా ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ

మాచర్ల: పట్టణంలోని 31 వార్డులకు చెందిన మెప్మాప్రాజెక్టు ఆర్పీలకు శుక్రవారం పురపాలక సంఘ కమిషనర్ వేణుబాబు, చైర్మన్ మదార్‌సాహెబ్ ఆధ్వర్యంలో ట్యాబ్‌లు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆర్పీ పట్టణంలోని డ్వాక్రా గ్రూపులను చైతన్య పరచాలని సూచించారు. డ్వాక్రా గ్రూపుల వివరాలు ట్యాబ్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు మాచర్ల మేనేజర్ శ్యామలాదేవి, సీఓ అంజలి పాల్గొన్నారు.

నేడు మల్లాది చంద్రశేఖర శాస్త్రి శతజయంతి సభ

అమరావతి: ప్రవచన సార్వభౌములు, శ్రీశృంగేరి శారద పీఠం, తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన పండితులు కీర్తిశేషులు మల్లాది చంద్రశేఖర శాస్త్రి శతజయంతి సభను శనివారం సాయంత్రం 5 గంటలకు స్థానిక యోగాశ్రమంలో నిర్వహిస్తున్నట్లు అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కౌశిక ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మందడి చలపతి రావు, మల్లాది రామచంద్ర శర్మ, రామనాథ శర్మలతో పాటు ప్రవచనకర్తలు నోరి నారాయణమూర్తి, పుల్లాభట్ల వెంకటేశ్వర్లు, మల్లాది ప్రభాకర శర్మ, మాచిరాజు వేణుగోపాల్, శనగవరపు రామ్మోహన శర్మ పాల్గొంటారని తెలిపారు. మండలంలోని ప్రజలందరు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి



రాజుపాలెం: మండలంలోని పెదనెమలిపురి గ్రామ సచివాలయం-2 వద్ద దేవరంపాడు జీసస్ క్రైస్ట్ ప్రేయర్ టెంపుల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని వారు కోరారు. చెట్లు ఎక్కువగా ఉన్న ప్రదేశంలో వర్షాలు ఎక్కువగా పడతాయని అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పాగళ్ల పూర్ణచంద్రరావు, వైస్ చైర్మన్ కోట బాబూరావు, కార్యదర్శి రమేష్‌రెడ్డి, జాన్, అబ్రహం, సామేలుబాబు, నన్నేపాముల చంద్రశేఖర్‌బాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజారావు, మహిళా కార్యదర్శి లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 88 మందికి ఉద్యోగాలు

క్రోసూరు: క్రోసూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో 88 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు జిల్లా నైపుణ్యాధికారి జి.తమ్మాజీరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాబ్ డ్రైవ్‌కు 10 కంపెనీలు హాజరు కాగా 225 మంది నిరుద్యోగులు హాజరయ్యారని తెలిపారు. వారిలో 88 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ జాబ్ మేళాను క్రోసూరులో నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది జిల్లా ఉపాధి కల్పన అధికారి రవీంద్ర నాయక్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ అంజి రెడ్డి పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

వెల్దుర్తి: మాచర్ల నియోజకవర్గాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరందిస్తామని చెప్పారు.

జూలై నెలలో ఈ పథకానికి శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ పథకానికి రూ.1,200 కోట్లుతో పనులు చేపడతామన్నారు. రూ.850 కోట్లతో మొదటి విడతగా మాచర్ల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ తాగునీరందిస్తామన్నారు. తన తల్లి దుర్గాంబ ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు జెర్రివాగు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేబీఆర్

ఫేజ్– 1 పథకాన్ని పూర్తి చేయటం జరిగిందని వివరించారు. రైతులు ఈ ప్రాజెక్టును ఉపయోగించుకోవటంలో విఫలమయ్యారని విమర్శించారు. ఏడాదికి రూ.2 వేలు మరమ్మత్తులకు ఇవ్వటానికి ముందుకు రాకపోవటంతో ఆ ప్రాజెక్టు మూలనపడిందని చెప్పారు. త్వరలోనే వరికపూడిసెల ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చి రైతులకు మేలు చేస్తామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యతను గుర్తించి పనులు పూర్తి చేయాలన్నారు. సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాయంకుల గోపాల్, ఎంపీడీఓ డి.ప్రసాద్, తహసీల్దార్ రాజశేఖర్ నాయక్, ఏఈలు శ్రీనివాసరెడ్డి, బాబు నాయక్, ఏఓ బాలాజీ గంగాధర్, ఈఓపీఆర్‌డీ మకట్‌లాల్, డాక్టర్ శ్రీరామ్, అంగన్‌వాడీ టీచర్ దుర్గా భవాని పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీపీగా మనీషా

మాచర్ల రూరల్: మండల పరిషత్ అధ్యక్షురాలిగా ఉపాధ్యక్షురాలు– 2 పరిమళ మనీషా బాధ్యతలు స్వీకరించారు. మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశాన్ని ఎంపీడీఓ ఫణీంద్రకుమార్ నిర్వహించారు. ఐదుగురు సభ్యులతోనే సమావేశం ముగించారు. మండలంలో మొత్తం 14 మంది ఎంపీటీసీలు ఉండగా శుక్రవారం జరిగిన సమావేశానికి ఐదుగురు మాత్రమే హాజరయ్యారు. మాచర్ల ఎంపీపీగా ఉన్న బూడిద మంగమ్మ దీర్ఘకాలికంగా సెలవుపై వెళ్లటంతో వైస్ ఎంపీపీలుగా పోతురెడ్డి సుజాత, పరిమళ మనీషాలు ఉన్నారు. వీరిలో మొదట వైస్ ఎంపీపీగా ఉన్న పోతురెడ్డి సుజాతకు ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వాలని 12 మంది ఎంపీటీసీలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఉన్నతాధికారులకు నివేదించారు. అంతేకాకుండా తను అనారోగ్యంతో సెలవు పెడుతున్నానని, బూడిద మంగమ్మ స్వయంగా అప్పటి జెడ్పీ సీఈఓను కలసి అర్జీ అందించారు. సంఖ్య బలం లేకున్నా మనీషాకు ఎంపీపీ ఇన్‌చార్జి బాధ్యతలు కట్టబెట్టడంపై విస్మయం వ్యక్తమవుతోంది. సభ్యుల ఆమోదాన్ని గౌరవించకుండా అధికారులను ఒత్తిడికి గురిచేసి ఆదేశాలు తీసుకురావటం పై ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఇన్‌చార్జి ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతున్న మనీషా

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

రెంటచింతల: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మలేరియా ఆరోగ్య పర్యవేక్షకులు సీహెచ్ అంకమ్మరావు అన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం రెంటచింతల పీహెచ్‌సీ పరిధిలోని పశర్లపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పలు కాలనీల ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇళ్లలోనున్న పాత టైర్లు, కొబ్బరిబోండాలను వెంటనే తొలిగించాలని, కూలర్‌లలోని నీటిని వారానికి ఒకసారి ఖచ్చితంగా మార్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వారి నివాస పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల ముందున్న సైడ్ కాలువలలో వారానికి ఒక్కసారి మడ్డి అయిల్ లేదా బ్లీచింగ్ చల్లుకోవాలని దీనితో కాలువలోని దోమలు నశిస్తాయని తెలిపారు. ప్రతి శుక్రవారాన్ని ఖచ్చితంగా డ్రైడేగా పాటించాలన్నారు.



దోమ లార్వాల నిర్మూలనకు సూచనలు ఇస్తున్న ఆరోగ్య పర్యవేక్షకులు అంకమ్మరావు

ప్రతి ఒక్కరూ దోమ తెరలను వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ ఏ.ఆంజనేయులు సూపర్‌వైజర్ బాషా, ఏఎన్‌ఎం శిరీష, హెల్త్ అసిస్టెంట్ కాశిం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేత

పిడుగురాళ్ల: దేశవ్యాప్తంగా జులై 9వ తేదీన జరపతలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పిడుగురాళ్ల పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులుకు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో సమ్మె నోటీసును శుక్రవారం అందజేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్లకు దోచి పెట్టే విధంగా నాలుగు వేతన కోడ్‌లు తీసుకువచ్చిందని ఆయన విమర్శించారు. దీనికి నిరసనగా జులై 9వ తేదీ జరపతలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో సంఘటిత కార్మికులదరు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీరింగ్



మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

కార్మికులు కోపూరు విజయ్, కాంద్రగుంట రాజు, గద్దె శ్రీను, రమేష్, వేముల శ్రీనివాస్, వెంకయ్య, నాగరాజు, తిరుపతిరావు, మధుబాబు, బత్తుల రామారావు, గుంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో విద్యార్థులకు పలు పోటీలు

పెదకూరపాడు: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో తల్లి పాత్రపై వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్, పాటలు, డ్రాయింగ్, కథల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి సత్యనారయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సీనియర్స్, జూనియర్స్, సబ్–జూనియర్స్ విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. వక్తృత్వ పోటీల్లో సీనియర్స్ విభాగంలో షేక్ ఆఫ్రోజ్, జూనియర్స్‌లో కె.దివ్యజ, సబ్ జూనియర్స్‌లో యామినీ శ్రీలు, వ్యాసరచనలో నస్రిన్, ఆఫ్రిన్, నవ్య, పాటల పోటీల్లో షాదీ, దీపిక, వెన్నెల, నాగ ఉపాసన, యాస్మిన్, డ్రాయింగ్‌లో మోహన్ గణేష్, మైనికా లక్ష్మీ, సమ్రీన్, కథలలో డోలేష్, సింధు, సిమ్రన్, నాటికలలో సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థులు, జీఆర్‌సీఆర్‌కే విద్యార్థులు గెలుపొందినట్లు సత్యనారయణ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ ప్రసాదరావు, ఉపాధ్యాయులు

విద్యార్థులకు పలు పోటీలు

అచ్చంపేట: పిల్లల విద్యాభివృద్ధిలో తల్లి పాత్ర అనే అంశంపై మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం వ్యాసరచన, డిబేట్, స్టోరీ టెల్లింగ్, పాటలు, పెయింటింగ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందచేసినట్లు ఎంఈవో ఏకుల ప్రసాదరావు తెలిపారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలను జి.విక్టర్,(ఎంపిపిఎస్, అచ్చంపేట), హసీనా (జపీహెచ్‌ఎస్, మాదిపాడు) డిబేట్‌లో జి.సహస్ర (ఆర్‌సీయం,



పెదకూరపాడులో విద్యార్థులకు పోటీలు

తాళ్లచెరువు) టి.కీర్తి, జెడ్పీహెచ్‌ఎస్,మాదిపాడు), స్టోర్ టెల్లింగ్‌లో ఎస్.వెంకటలక్ష్మి (ఎంపిపిఎస్, అచ్చంపేట) పాటల పోటీలో సీహెచ్ సుప్రియ (ఎంపిపిఎస్ ఎస్సీ, వేల్పూరు) పి.నక్షత్ర (జెడ్పీహెచ్‌ఎస్, మాదిపాడు) పెయింటింగ్‌లో ఎన్ సౌమ్య, (ఎంపిపిఎస్, చామర్రు) బి.షర్మిల జెడ్పీహెచ్‌ఎస్ (మాదిపాడు) విద్యార్థులు బహుమతులు సాధించినట్లు తెలిపారు.

విలేకరికి టీడీపీ నేత బెదిరింపులు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న విలేకరి మురళి

మాచర్ల: పట్టణంలో ప్రజల సమస్యలపై కథనాలు రాస్తున్న విలేకరిని టీడీపీ నేత డి.శశిభూషణ్‌రెడ్డి ఫోన్‌లో బెదిరించాడు. దీనిపై జర్నలిస్టు నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. బాధిత విలేకరి విద్యాధరణి మురళి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాలు.. పట్టణంలో కోడెల శివప్రసాదరావు నగర్‌లోని సమస్యలను పరిష్కరించడం లేదంటూ పత్రికలో కథనం ప్రచురితమైంది. దీనిపై శశిభూషణ్‌రెడ్డి ఫోన్‌లో విలేకరిపై తీవ్ర పదజాలంతో దూషించారు. దీనిపై విలేకరి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. శశిభూషణ్‌రెడ్డి వలన తనకు ప్రాణ హాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మురళి.వెంట జర్నలిస్టు నాయకులు కె.రామూర్తి, యు.రమేష్, బి.పాపారావు, పఠాన్ ఖాన్, రాంబాబు, చెన్నకేశవరావు, మాచర్ల రూబెన్ డానియేల్, చంద్రారెడ్డి ఉన్నారు.

మాచర్ల రూరల్: విలేకరిని టీడీపీ నేత బెదిరించడం హేయమైన చర్య అని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు పేర్కొన్నారు. బెదిరించిన శశిధర్ రెడ్డిపై చర్య తీసుకోవాలని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ రమణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జునచారి, పఠాన్ జాని ఉన్నారు.

మొహరం ఇస్లామిక్ సంవత్సరం ప్రారంభం

క్రోసూరు: మొహరం ఇస్లామిక్ సంవత్సరం శుక్రవారం నుంచి ప్రారంభమైనట్లు మొహరం నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. గురువారం సాయంత్రం నెలవంక చూసిన అనంతరం మొహరం ప్రారంభవుతుందని అన్నారు. మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమాం హుస్సేన్ కర్బల మైదానంలో బలిదానాన్ని స్మరించుకుంటూ మానవత్వానికి పునరంకితమవుతూ 10 రోజుల అనంతరం జూలై 6వ తేదీన మొహరం నిర్వహిస్తారని తెలిపారు. మండలంలోని దొడ్లేరు, క్రోసూరు, హసనాబాద్ గ్రామాల్లో ముజావర్ల చావిడ్లలో పీర్లు ఏర్పాటు చేసి పది రోజుల సంతాప దినాలు నిర్వహించటం ఆనవాయితీ. హిందూ, ముస్లింలందరూ ఐక్యంగా పీర్ల పండగను ఘనంగా నిర్వహిస్తారు.



వాసవీ మాతకు ఆషాఢ సారె సమర్పణ

నరసరావుపేట ఈస్ట్: పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి ఆషాఢమాస సారె సమర్పించారు. కార్యక్రమంలో 125 మహిళలు అత్యంత వైభవంగా అమ్మవారి నగరోత్సవం నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి 58 రకాల పూలు, గాజులు, చీరలు, జాకెట్ ముక్కలు, గోరింటాకు ప్యాకెట్స్, పిండి వంటలు అమ్మవారికి సారెగా సమర్పించారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొత్తమాసు మెహర్ బాబు, కార్యదర్శి కొత్తమాసు వెంకటప్పయ్య, కోశాధికారి పాత్తూరి లక్ష్మీప్రసాదరావు, మారుతి కృష్ణ, రెడ్డి శ్రీనివాసరావు, కొత్త హనుమంతురావు, మురారిశెట్టి పద్మ, యక్కల సుజాత, కొత్తూరి లక్ష్మీ, చలువాది బ్రహ్మయ్య, చేగు వెంకటేశ్వరరావులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు.



నగరోత్సవంలో పాల్గొన్న మహిళలు

మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి

పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక

పెదకూరపాడు: మలేరియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 75త్యాళ్ళూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక అన్నారు. మలేరియా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం 75త్యాళ్ళూరులో మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ వర్షకాలం మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధుల బారిన పడకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. జ్వరం బారిన పడితే వెంటనే స్థానిక ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవా లని తెలిపారు. సత్తెనపల్లి సబ్‌యూనిట్ అధికారి బేగ్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతో పాటు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు దిలీప్‌కుమార్, శ్రీనివాసరావు, సుభాషిని, పీహెచ్‌ఎస్ దుర్గకుమారి, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



త్యాళ్ళూరులో మలేరియాపై అవగాహన ర్యాలీలో వైద్య సిబ్బంది

ముందస్తు జాగ్రత్తలతోనే మలేరియా అంతం

నకరికల్లు: మలేరియా రాకుండా అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ సూచించారు. మండలంలోని కండ్లకుంట, రూపెనగుంట్ల గ్రామాల్లో శుక్రవారం మలేరియా నివారణ మా సోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టారు. మలేరియా అంతం మనతోనే.. మనందిరిలో మార్పుతో.. మ లేరియా అంతం సాధ్యం అంటూ నినాదాలు చేశా రు. ఈ సందర్భంగా



మలేరియా మాసోత్సవాల ర్యాలీలో అధికారులు, వైద్య సిబ్బంది

ఆయన మాట్లాడుతూ జూన్ 30వ తేదీ వరకు మలేరియా వ్యాధి నివారణ మా సోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆవాస ప్రాంతాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చూ సుకోవాలన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికా రి కుంచాల శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులకు విద్యార్థులు దూరంగా ఉండాలి

పణిదం పీహెచ్‌సీ వైద్యాధికారి కవిత

సత్తెనపల్లి: పొగాకు, దాని ఉత్పత్తులకు విద్యార్థులు దూరంగా ఉండాలని పణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి యూఎస్ఎల్ కవిత అన్నారు. మండలంలోని పణిదం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం(ఎన్‌టీసీపీ)లో భాగంగా విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవిత మాట్లాడుతూ యవ్వన ప్రాయంలోనే చాలామంది సిగరెట్లు, బీడీ, పాన్ మసాలా వంటి పొగాకు ఉత్పత్తులను వాడటం వలన ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. పొగాకు, దాని ఉత్పత్తుల వినియోగం వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్‌ఎం ఎ.పద్మలత మాట్లాడుతూ గ్రామ స్థాయిలో మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, గ్రామ, పాఠశాల కమిటీలు స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు పొగాకుతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి పొగాకు రహిత గ్రామాలకు పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దార్ల గోపీచంద్, వలేటి లాస్య, కొల్ల జితేంద్ర ఫణిలకు వైద్య ఆరోగ్యశాఖ తరఫున ప్రశంసాపత్రం, స్కూల్ బ్యాగ్ బహుమతులుగా అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న డాక్టర్ కవిత, హెచ్‌ఎం పద్మలత

పొగాకు వాడడం వలన అనేక రోగాలు

రాజుపాలెం: పొగాకు వాడడం వలన తెలియకుండనే అనేక రోగాలు వస్తాయని, క్యాన్సర్ కూడా వస్తుందని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పాల్‌రవి తెలిపారు. మండల కేంద్రంలోని రాజుపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పొగాకు నియంత్రణ కార్యక్రమంపై శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించి ఉత్తమ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, స్కూల్ బ్యాగ్‌లను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాల్‌రవి మాట్లాడుతూ పొగాకు వాడడం వలన ఆరోగ్యం దెబ్బతింటుందని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో-1 బి.మల్లిఖార్జునశర్మ, హెచ్‌ఎం శైలజ, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



బ్యాగ్‌లను పంపిణీ చేస్తున్న డాక్టర్, ఎంఈఓ



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఆర్‌బీఎస్‌కే జిల్లా కో ఆర్డినేటర్ స్వర్ణరాజేశ్వరి

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ముప్పాళ్ళ: జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ముప్పాళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముందుగా పొగాకు ఉత్పత్తుల వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే జిల్లా కో ఆర్డినేటర్ డా.స్వర్ణరాజేశ్వరి, పీహెచ్‌సీ వైద్యులు డా.జయకృష్ణప్రవీణ్, హోమియో వైద్యులు పద్మావతిలు అవగాహన కలిగించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లోని విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.నాగేంద్రమ్మ, సీహెచ్‌ఓ దస్తగిరి, సూపర్‌వైజర్ పీటర్‌డేమియన్, పీఈటీ మాబుసుభాని, ఏఎన్‌ఎంలు సుశీల, వెంకటరత్నం, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు ఉచిత నేత్ర వైద్య శిబిరం

సత్తెనపల్లి: పెన్షనర్లు ఉచిత నేత్ర వైద్య సేవలను వినియోగించుకోవాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ పల్నాడు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో శుక్రవారం నరసరావుపేట డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సీవిజన్ నేత్ర వైద్యశాల సహకారంతో పెన్షనర్స్‌కు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ పెన్షనర్లు నేత్రాల పట్ల అప్ర మత్తంగా ఉండాలన్నారు. పెన్షనర్లకు నరసరావుపేటలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తామని వైద్యశాల బాధ్యులు తెలిపారు. వైద్యశాల బాధ్యులు 10 కుర్చీలను పెన్షనర్స్ కార్యాలయా నికి వితరణ చేశారు. ఈ సందర్భంగా టాటా ఇన్సూరెన్స్ మేనేజర్ త్రివేణి వారి సంస్థల గురించి, ఆదాయా న్ని పొందే విధానం గురించి వివరించారు. కా ర్య క్రమంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసి యేషన్ సత్తెనపల్లి శాఖ అధ్యక్షుడు జక్కుల లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ కేబీఆర్‌జే ప్రసాద్, పోతులూరయ్య, గద్దె మురహరిరావు, అంకాళ్ల ప్రభుదాసు, చంద్రయ్య, మల్లేశ్వరరావు, పాత్తూరి రామకోటయ్య, సూర్యనారాయణ, నాసరయ్య, నాగవర్ధన్, మొహిద్దీన్, అంతయ్య, జగన్నాథ నాయుడు, శృంగారం, లియోరాజ్, వెంకట్రావు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు.



నేత్ర వైద్య సేవలు పొందుతున్న పెన్షనర్లు

ఆలయాల పరిశీలన

మాచర్ల: ప్రసిద్ధి చెందిన శ్రీలక్ష్మీ చెన్నకేశవ, వీరభద్రస్వామి దేవాలయాలను దేవదాయ శాఖ డీఈ శ్రీనివాసులు, ఏఈ జయప్రకాష్‌రావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని కలిశారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



సత్తెనపల్లి: న్యాయవాద పరిరక్షణ చట్టంను పటిష్టంగా అమలు చేయాలని సత్తెనపల్లి న్యాయవాదులు డిమాండ్ చేశారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్‌లో న్యాయవాది బి.శ్యామ్‌కుమార్‌పై మచిలీపట్నం డీఎస్పీ రాజు న్యాయవాదిని దూషించి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగూరి అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని నాలుగు న్యాయస్థానాల్లో న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించి న్యాయదేవత విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చిన్నం మణిబాబు, న్యాయవాదులు కళ్ళం వీరభాస్కరరెడ్డి, దివ్వెల శ్రీనివాసరావు, జానీ ఖాజావలి, చావా బాబురావు, జొన్నలగడ్డ విజయ్‌కుమార్, ఏపీ కృష్ణారెడ్డి, బూతు కూరి రామిరెడ్డి, ఉడుముల విద్యాసాగర్‌రెడ్డి, ఇ. ఏడుకొండలు, తవ్వా హరనాథ్, ఉల్లం మధు, కా శీమాల మార్కు, బాదినేడి శ్రీనివాసరావు, నర్రా శ్రీనివాస్, కూరపాటి శ్రీరామమూర్తి ఉన్నారు.